VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
గురువారం 04 మార్చి 2024
సంపుటి.01 సంచిక.241


2లో

## వందరోజుల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌ను వదలబోం

బిఆర్ఎస్ గెలిస్తేనే అసెంబ్లీలో పోరాడగలం

కాంగ్రెస్‌కు అభ్యర్థులు లేక బిఆర్ఎస్‌కు గాలం

కెసిఆర్ రాగానే భయంతో.. కాల్వల్లోకి నీళ్లు వదిలారు

భువనగిరి పార్లమెంట్ సమీక్షలో హరీష్ రావు




# కాంగ్రెస్ ప్రభుత్వానికి నీటి నిర్వహణ చేసే తెలివి లేదు

కొండా సురేఖ మెదడులేని విమర్శలు చేస్తోంది: మాజీ మంత్రి కేటీఆర్

చట్ట వ్యతిరేక వ్యవహారాలు, ఫోన్ ట్యాపింగ్‌తో నాకు సంబంధం లేదు

చనిపోయిన రైతుల వివరాలు సీఎంకు పంపిస్తామని వెల్లడి

**మిషన్ భగీరథ నిర్వహణ కూడా కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలియదని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.**

**హైదరాబాద్:** 'నాకు ఎలాంటి చట్ట వ్యతిరేక వ్యవహారాలతో, ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదు. ఫోన్ ట్యాపింగ్ అంటూ లీకు వీరుడు రేవంత్‌రెడ్డి నా వ్యక్తిత్వ హననానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నాడు. ఆయనకు మీడియా సమావేశం పెట్టి ఆధారాలు బయట పెట్టే దమ్ము లేదు. పోలీసు రిమాండులో ఉన్న వారి ఫోన్ల నుంచి కూడా లీకులు వస్తున్నాయి. నేను ఎవరో హీరోయిన్లను బెదిరించినట్లు మంత్రి కొండా సురేఖ మెదడు లేని విమర్శలు చేస్తోంది.
ఇలాంటి దిక్కుమాలిన పనులు చేయాల్సిన కర్మనాకేంటి? ఎవరి ఫోన్లూ ట్యాపింగ్ చేయాల్సిన, బెదిరించాల్సిన అవసరం మాకు లేదు. అడ్డగోలుగా చెత్త మాటలు మాట్లాడితే మంత్రి అయినా ముఖ్యమంత్రి అయినా తాటతీస్తాం.. న్యాయపరంగా ఎదుర్కొంటాం..'అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యాలయం తెలంగాణ భవన్‌లో బుధవారం పార్టీ ఎమ్మెల్యేలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ట్యాపింగ్‌పై 2004 నుంచే విచారణ జరిపించాలి '2011లో కిరణ్‌కుమార్‌రెడ్డి సీఎంగా ఉన్నపుడు, అప్పుడు ఎంపీలుగా ఉన్న రాజగోపాల్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్ తదితరులు తమ ఫోన్లను ట్యాపింగ్ చేస్తున్నాడని ఆరోపించారు. అందువల్ల విచారణ పరిధి పెంచి 2014 నుంచి కాదు 2004 నుంచి ట్యాపింగ్ అంశంపై విచారణ జరిపించాలి. పోలీసు అధికారులు మహేందర్‌రెడ్డి, శివధర్‌రెడ్డి, రవిగుప్తా తదితరులు 2014కు ముందు కాంగ్రెస్ ప్రభుత్వంలోనూ కీలక పోస్టుల్లో పనిచేశారు. కేసీఆర్ మాత్రమే బాధ్యులు అని లీకులు ఇస్తున్నవారు ఆ ఆధికారులను ఎందుకు విచారణకు పిలవడం లేదు. గతంలో నా ఫోన్ మీదా నిఘా ఉన్నట్లు ఆపిల్ సంస్థ నుంచి మెసేజ్ వచ్చింది. ఫోన్ ట్యాపింగ్ అంటూ యూ ట్యూబ్‌లు, పనికి మాలిన ఛానళ్లకు రిమాండు రిపోర్టు పేరిట లీకులు ఇస్తున్నారు..'అని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.
ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం
'రుణమాఫీపై వెకిలిగా నవ్వుతున్న రేవంత్‌రెడ్డి మొగోడు అయితే రైతులకు ఊరటనివ్వాలి. కాళేశ్వరం, గొర్రెలు..బర్రెల స్కీంలో అవినీతి, ఫోన్ ట్యాపింగ్ అంటూ రోజుకో అంశం తెరమీదకు తెస్తూ ప్రజల దృష్టిని మళ్లించేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నాడు.

రేవంత్‌పై అవాకులు చవాకులు

## మానాలి


2లో

ఫోన్ ట్యాపింగ్‌లో చట్ట ప్రకారమే చర్యలు

ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతాం

మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ


2లో

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం

ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలి మంటలు

మేనేజర్ రవి సహా మరో ఆరుగురు మృత్యువాత

సహాయక చర్యలు ముమ్మరం...రంగంలోకి దిగిన ఫైరింజన్లు



## ఫోన్ ట్యాపింగ్‌పై సీఎం రేవంత్ సీబీఐ దర్యాప్తు కోరాలి

హైదరాబాద్: గతంలో ప్రతిపక్ష నేతల ఫోన్లను ట్యాప్ చేశారని భాజపా ఎంపీ లక్ష్మణ్ ఆరోపించారు. నాంపల్లిలోని భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. దుబ్బాక, మునుగోడు, హుజూరాబాద్ ఉప ఎన్నికల్లోనూ ట్యాపింగ్ జరిగినట్లు ఆరోపణలు వచ్చాయన్నారు. దీని సూత్రధారులపై పూర్తిస్థాయి విచారణ చేయాలన్నారు. సీబీఐతో దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అసలైన దోషులను వదిలిపెట్టొద్దన్నారు. సీఎం రేవంత్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ఫోన్ ట్యాపింగ్‌పై సీబీఐ దర్యాప్తు కోరాలని లక్ష్మణ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్, భారాస వైఖరి.. టామ్ అండ్ జెర్రీ ఫైట్‌లా ఉందన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడు పరస్పర విమర్శలతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 'ధరణి' మీద విచారణకు కమిటీ వేశారని.. దానికి అతీగతీ లేదన్నారు. భారాస ప్రభుత్వం పదేళ్ల పాటు ఫోన్ ట్యాపింగ్ చేసిందన్నారు. దీనిపై గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. దిల్లీ మద్యం కేసులో భారాస ఎమ్మెల్సీ కవితకు బెయిల్ రాలేదంటే ఆధారాలు గట్టిగా ఉన్నట్లు తెలుస్తోందని చెప్పారు.

కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు తీర్పును నేడు ప్రకటించనున్న ధర్మాసనం


2లో

# రాష్ట్రంలో ఎన్నికల నిర్వహణకు పక్కా చర్యలు

ప్రశాంతంగా ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు

ఎన్నికల ప్రధానికారితో వీడియో కాన్ఫరెన్స్‌లో సిఎస్

**హైదరాబాద్:** రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు అన్ని చర్యలు చేపట్టినట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణపై భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్, కేంద్ర ఎన్నికల కమిషనర్లు జ్ఞానేశ్వర్ కుమార్, డా. సుఖ్ బీర్ సింగ్ సంధు లతో కలసి అన్ని రాష్ట్రాల ప్రధాన కార్యదర్శులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి సమీక్షించారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డీజీపీ రవీ గుప్తా, ఇతర ఉన్నతాధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.
రాష్ట్రంలో శాంతియుతంగా, పారదర్శకంగా ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో మొత్తం మీద శాంతి భద్రతల పరిస్థితి పూర్తిగా అదుపులో ఉంది ప్రశాంతంగా ఉందని తెలిపారు. రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద జిల్లాలైన భద్రాద్రి కొత్తగూడెం, భూపాలపల్లి, ములుగు జిల్లాలపై, పొరుగు రాష్ట్రమైన ఛత్తీస్ గఢ్ తో సమన్వయంతో ప్రత్యేక దృష్టి సారించినట్లు, తెలంగాణా కు 860 కిలోమీటర్ల నాలుగు రాష్ట్రాల సరిహద్దు ఉందని, 154 చెక్ పోస్టులు తెరిచామని తెలిపారు. పోలీసు, ఎక్సైజ్, కమర్షియల్ టాక్స్, రవాణా శాఖలు సరిహద్దు రాష్ట్రాలతో కోఆర్డినేషన్ సమావేశాలను నిర్వహించాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు
రూ. 69 .66 కోట్లను స్వాధీన పర్చుకున్నామని, వీటిలో రూ. 27 .38 నగదు, 10 కోట్ల విలువైన మద్యం, రూ. 16 .14 విలువైన డ్రగ్స్, నార్కోటిక్స్ స్వాధీన పర్చుకోగా, రూ. 7 .49 కోట్ల విలువైన మెటల్స్ స్వాధీన పర్చుకున్నామని వివరించారు. రాష్ట్రానికి
60 కంపెనీల కేంద్ర పారా మిలటరీ బలగాలు వచ్చాయని, మరో 100 కంపెనీల బలగాలు త్వరలోనే రానున్నాయని వివరించారు. మర్చి 16 వతేదీ నుండి ఇప్పటి వరకు 6022 మందిని బైండ్ ఓవర్ చేశామని తెలియచేసారు.



# పర్యావరణ విధ్వంసంతో ఉష్ణోగ్రతల్లో మార్పు
# ఎప్పుడూ లేనంతగా రికార్డుస్థాయి ఎండలు

**న్యూఢిల్లీ:** పర్యావరణ సమతుల్యత దెబ్బతినడం,ప్యారిస్ ఒప్పందానికి అనుగుణంగా నడచుకోక పోవడం వంటి కారణాలతో దేశంలో ఏటేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. హిమానీ నదాలు కరగి పోతున్నాయి. దీంతో ప్రతికూల వాతావరణ పరిస్థితులు సాధారణం అయ్యాయి. దేశంలో గత 122 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా మార్చి నెలలో రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయని భారత వాతావరణ విభాగం వెల్లడించింది. పశ్చిమ అలజడులు లేకపోవడం వల్ల వర్షపాతంలో లోటు ఏర్పడిందని, అందుకే ఉత్తర, దక్షిణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని వివరించింది. గతేడాది తక్కువ వర్షపాతం నమోదైందని, అది సాధారణం కన్నా 71 శాతం తక్కువని తెలిపింది. 1901 మార్చి నుంచి ఇంత తక్కువ నమోదు కావడం ఇది మూడోసారని చెప్పింది. రాష్ట్రంలో భానుడు భగ్గు మంటున్నాడు. గరిష్ట ఉష్ణోగ్రతలు 43.2 డిగ్రీలు దాటుతుండటంతో ఇండ్ల నుంచి బయటికొచ్చేందుకు జనం జంకుతున్నారు. వేడిగాలుల తీవ్రత అధికంగా ఉంటోంది. అత్యవసరమైతే తప్ప మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 4 గంటల లోపు బయటకు రావొద్దని అధికారులు సూచిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అత్యధికంగా ఆదిలాబాద్ జిల్లాలో గరిష్ట ఉష్ణోగ్రత నమోదైనట్టు వెల్లడించింది. రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు భారీగా పెరుగుతున్న నేపథ్యంలో మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 వరకు అత్యవసరమైతే తప్ప బయటకు



రావొద్దని వైద్యారోగ్యశాఖ సూచించింది. ముఖ్యంగా వృద్ధులు, పిల్లలు మరింత జాగ్రత్తగా ఉండాలని కోరింది. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మంగళవారం సలహాలు, సూచనలు జారీ చేశారు. ఎండలో పనిచేయడం, ఆటలాడటం చెప్పులు లేకుండా బయట తిరగడం వంటివి చేయవద్దని చెప్పారు. పార్క్ చేసిన వాహనాల్లోకి పిల్లలు, పెంపుడు జంతువులు వెళ్లకుండా చూడాలని సూచించారు. మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల మధ్యలో వంటగదికి దూరంగా ఉండటం మంచిదని సూచించారు. మద్యం, చాయ్, కాఫీ, స్వీట్స్, కూల్‌డ్రింక్స్‌కు దూరంగా ఉండాలని చెప్పారు. శరీర ఉష్ణోగ్రతలు 40.5 సెంటిగ్రేడ్ కంటే ఎకువగా నమోదవడం, విపరీతమైన చెమట, దాహం వేయడం, మగత, బలహీనత, తలతిప్పడం, కండరాలు పట్టేయం వంటి లక్షణాలు కనిపిస్తే అప్రమత్తం కావాలని సూచించారు. జంటనగరాల్లోనూ ఎండలు మండుతున్నాయి. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో 41-42 డిగ్రీల పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణంగా 2-3 డిగ్రీల ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతుండడంతో వడగాల్పుల ప్రభావం అధికంగా కనిపిస్తోంది. జనసంచారం తగ్గి రోడ్లు నిర్మానుష్యంగా కనిపిస్తున్నాయి. అత్యధికంగా మూసాపేట- 41.9, ఖైరతాబాద్, చందానగర్- 41.7 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

## వందరోజుల్లో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి

**యాదాద్రిభువనగిరి:** కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎవరు పడగొట్టరని.. ఆ పార్టీలోని నేతల గ్రూప్ రాజకీయాలే పడగొడతాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. బుధవారం భువనగిరి పార్లమెంట్ నియోజవకర్గ సమీక్ష సందర్భంగా మాట్లాడుతూ... వంద రోజుల్లో హామీలను అమలు చేస్తామని చెప్పి సీఎం రేవంత్‌రెడ్డి మోసం చేశారని మండిపడ్డారు. మహాలక్ష్మి పేరుతో మహా మోసం చేశారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌ని ఓడించాలని అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి 6 గ్యారెంటీలను అమలు చేసేలా పోరాడుతామన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రైతులను పరామర్శించడానికి బయలుదేరగానే రేవంత్ భయపడి కాల్వలోకి నీళ్లు వదిలేలా అధికారులను ఆదేశించారని చెప్పారు. కాంగ్రెస్‌కి పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థులు లేరని.. అందుకనే తమ పార్టీ నుంచి బలవంతంగా చేర్చుకుంటున్నారని మండిపడ్డారు. ఈ ఎన్నికల తర్వాత కరెంట్ బిల్లు పెంచుతారని...అన్ని రకాల ఛార్జీలు పెరుగుతాయన్నారు. బీజేపీ పాలనలో అన్ని ధరలు పెంచారని ధ్వజమెత్తారు. బీజేపీ నేతలు అయోధ్య రామాలయం కట్టి , అక్షింతలు పంచి రాజకీయం చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాముడు అందరికీ దేవుడని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలని చెప్పారు. తమ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిన నలుగురు అభ్యర్థులు దానం నాగేందర్, కడియం కావ్య, పట్నం సునీత, రంజిత్ రెడ్డి ఎంపీ ఎన్నికల్లో మూడో స్థానానికే పరిమితమవుతారని అన్నారు. ఈ యాసంగిలో రైతుల ధాన్యాన్ని క్వింట రూ. 2500కు ప్రభుత్వం కొనాలని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉన్నత కాలం బీఆర్ఎస్ ఉంటుందని చెప్పారు. ఈ కష్టకాలంలో తమ పార్టీని వదిలిపెట్టి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఏ నాయకులను వదిలిపెట్టమని.. కేసీఆర్ కాళ్లు పట్టుకున్నా.. మళ్లీ పార్టీలోకి రానివ్వబోమని హరీష్‌రావు హెచ్చరించారు. కాంగ్రెస్ అంటేనే లీకులే, ఫేక్ న్యూస్‌లు. పాలన గాలికొదిలేసి అక్రమ కేసులతో కాలయాపన చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీశ్ రావు మండిపడ్డారు. ఈ ఎన్నికలు తమ పాలనకు రెఫరెండమని సీఎం రేవంత్ రెడ్డి అంటున్నాడు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బొంద పెట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఎన్నికల కోడ్ సాకుతో హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ మోసం చేసిందని మండిపడ్డారు. ధాన్యానికి రూ.500 బోనస్ ఇస్తామని మాట తప్పిందని ఆరోపించారు. ఆడబిడ్డలకు నెలకు రూ.2,500 ఇస్తాం అని మోసం చేశారు. కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కు లేదన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ మోసాలను గ్రామాల్లో విడమర్చి చెప్పాలన్నారు. క్యామ మల్లేష్ మాస్ లీడర్. భువనగిరిలో తప్పకుండా గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. స్వయానా రాహుల్ గాంధీ సంతకాన్ని ఫోర్జరీ చేసి పార్టీ నుంచి సస్పెండ్ అయిన వ్యక్తి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అని ఎద్దేశా చేశారు. అసెంబ్లీలో కొట్లాడాలంటే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలువాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ సబ్బండ వర్గాలను నిలువునా మోసం చేసిందని మండిపడ్డారు. మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనేనని స్పష్టం చేశారు. కార్యకర్తలు అంతా ఉద్యమ స్ఫూర్తితో పోరాటం చేయాలన్నారు.

## రేవంత్‌పై అవాకులు చవాకులు మానాలి

**హైదరాబాద్,:** ఫోన్ ట్యాపింగ్ అంశం రాష్ట్రాన్ని కుదిపేస్తోంది. ఫోట్ ట్యాపింగ్ వ్యవహారంపై అధికార కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. తాజాగా ఈ అంశంపై మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్‌పై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం మంచిది కాదన్నారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఫోన్ ట్యాపింగ్‌లో అందరూ బయటకి వస్తారన్నారు. అందరి ఫోన్‌లు ట్యాప్ చేశారని.. విచారణలో అన్నీ బయటకు వస్తాయని తెలిపారు. కేటీఆర్ నోటీసులు ఇచ్చుకుంటే ఇచ్చుకో అని అన్నారు. తాము పద్దతి ప్రకారం పనిచేస్తామన్నారు. మిషన్ భగీరథ తప్పుడు స్కీం అని వ్యాఖ్యలు చేశారు. తాము తెచ్చిన వాటర్ మేకానిజం కంటిన్యూ చేయొద్దని కేసీఆర్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం తప్పు అని అన్నారు.

తమ ప్రభుత్వం గురించి కేటీఆర్ రైతులను అడిగితే తెలుస్తుందని.. తాము ఏం చేస్తామో సంవత్సరంలో చేసి చూపిస్తామన్నారు. రుణమాఫీ చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేయకపోవడంతో రైతులు ఇబ్బంది పడ్డారన్నారు. పూర్తి స్థాయి బడ్జెట్‌లో రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రతి రైతును మోసం చేశారన్నారు. గత ప్రభుత్వ పాలనలో నాటి సీఎం, వ్యవసాయ మంత్రికి రైతుల కోసం ఎన్ని విజ్ఞాపనలు చేసినా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో వర్షాలుపడలేదని.. కాంగ్రెస్ పాలనలో కరువు వచ్చిందని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ది కోసం బీఆర్ఎస్ హడావిడి చేస్తోందని మంత్రి శ్రీధర్ బాబు వ్యాఖ్యలు చేశారు.

## కేజ్రీవాల్ అరెస్ట్‌పై ఢిల్లీ హైకోర్టులో వాదనలు
## తీర్పును నేడు ప్రకటించనున్న ధర్మాసనం

**న్యూఢిల్లీ:** దిల్లీ మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ ను ఈడీ అరెస్టు చేసింది. దీనిని సవాల్ చేస్తూ కేజ్రీవాల్ దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. వ్యాజ్యాన్ని విచారించిన అనంతరం జస్టిస్ స్వర్ణకాంత శర్మ ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువడే అవకాశం ఉంది. సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. రాబోయే ఎన్నికల్లో మొదటి ఓటు వేయకముందే ఆప్ పార్టీని కూల్చివేసేందుకు ప్రయత్నిస్తున్నారని వాదించారు. కేజ్రీవాల్ తరపు న్యాయవాది సింఘ్వీ మాట్లాడుతూ ఇది చాలా ముఖ్యమైన కేసు అని కోర్టుకు తెలిపారు. అరెస్టు కారణంగా ఆయన లోక్‌సభ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పాల్గొనలేరని చెప్పారు. రాజ్యాంగ విరుద్ధంగా అరెస్టు చేశారని కోర్టు దృష్టికి తీసుకువెళ్లారు. ఈడీ తరఫున ఎస్వీ రాజు వాదనలు వినిపించారు. ఈ కేసులో డిజిటల్ ఆధారాలను ధ్వంసం చేశారని కోర్టుకు చెప్పారు. లిక్కర్ కేసులో డబ్బుకు సంబంధించి న వ్యవహారాన్ని గుర్తించామని హవాలా ద్వారా వందకోట్ల రూపాయలు ఆప్ పార్టీకి అందాయని చెప్పారు. వాటిని గోవా ఎన్నికల్లో ఖర్చు చేశారన్నారు. ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్ అన్ని నిర్ణయాలు ఆయనే తీసుకుంటారని, ఆప్ మీడియా ఇన్‌ఛార్జ్ విజయ్ నాయర్ లిక్కర్ కేసులో కీలకపాత్ర వహించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఈ కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్‌ను ఏప్రిల్ 15 వరకు జ్యుడీషియల్ కస్టడీలో తీహార్ జైలుకు తరలించారు. ఘటనపై ఆయన భార్య సునీతా కేజ్రీవాల్ స్పందించారు. ఎన్నికల సమయంలో ప్రచారం చేయకుండా అడ్డుకునేందుకు ఆయనను జైల్లో పెట్టారని ఆరోపించారు. ఈ నియంతృత్వ పాలనకు దేశ ప్రజలు సమాధానం చెబుతారని హెచ్చరించారు. కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడమే బీజేపీ, ఈడీల లక్ష్యమనే విషయం అర్థమైందన్ని÷ర్ అయ్యారు.

## సంగారెడ్డి జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం



సంగారెడ్డి: జిల్లాలో భారీ అగ్ని ప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం రియాక్టర్ పేలి మంటలు భారీగా వ్యాపించాయి. ఈ అగ్ని ప్రమాదంలో పరిశ్రమ డైరెక్టర్ రవితో పాటు మరో ఆరుగురు కార్మికులు మృతి చెందారు. ఈ ప్రమాదంలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని మంటలార్పేందుకు ప్రయత్నిస్తున్నారు. క్షతగాత్రులను సమీపంలోని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఫ్యాక్టరీలో ఉన్న కార్మికులను బయటకు తీసుకురావడానికి తీవ్రంగా శ్రమిస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలోని ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో బుధవారం సాయంత్రం భారీ అగ్నిప్రమాదం జరిగింది. హత్నూర మండలం చందాపూర్ వద్ద ఉన్న ఎస్బీ ఆర్గానిక్స్ పరిశ్రమలో రియాక్టర్ పేలడంతో మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో ఎస్బీ పరిశ్రమలో మేనేజర్ గా చేస్తున్న రవి మృతి చెందినట్లు సమాచారం. ఇప్పటివరకూ ఏడుగురు వ్యక్తులు చనిపోగా, మరో 10 మంది వరకు కార్మికులు తీవ్రంగా గాయపడ్డారు. మంటలు పక్కనున్న మరో పరిశ్రమకు వ్యాపించాయి. చుట్టుపక్కల వారిని సాధ్యమైనంత త్వరగా అక్కడి నుంచి ఖాళీ చేయిస్తున్నారు. పోలీసులు అక్కడికి చేరుకుని గాయపడిన వారిని, మృతదేహాలను సంగారెడ్డిలోని ఆసుపత్రికి తరలిస్తున్నారు. అగ్ని ప్రమాదం సమాచారం అందుకున్న సిబ్బంది ఫైరిరజన్లతో అక్కడికి చేరుకుని మంటల్ని అదుపులోకి తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో 50 మంది కంపెనీలోపల ఉన్నట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడిపోయి అక్కడ భయానక వాతావరణం కనిపిస్తోంది.

## రాజకీయ దుమారం
## రేపుతున్న పెన్షన్ల పంపిణీ



**చంద్రబాబు తీరువల్లే ఈ దురవస్థ ఏర్పడింది**

**వలంటీర్లపై ఇసికి ఫిర్యాదు చేయడంతోనే సమస్య**

**మండిపడ్డ మాజీమంత్రి పేర్ని నాని**

**అమరావతి:** ఏపీలో ఇంటింటికీ పెన్షన్ పంపిణీ రద్దు అంశం రద్దు రాజకీయ దుమారం రేపుతోంది. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా వాలంటీర్ల ద్వారా పెన్షన్, ఇతర ప్రభుత్వ పథకాల పంపిణీ రద్దు చేయాలంటూ విపక్షాలు చేసిన ఫిర్యాదు మేరకు ఈసీ ఈ నిర్ణయం తీసుకుంది. పెన్షన్ పంపిణీ కోసం ప్రత్యామ్నాయాలు వాడుకోవాలన్న ఈసీ సూచనతో ప్రభుత్వం సచివాలయాల వద్ద పెన్షన్ పంపిణీ ప్రారంభించింది. అయితే, చాలా చోట్ల పెన్షన్ పంపిణీలో జాప్యం అవుతుండటంతో వృద్దులు వికలాంగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధినేత చంద్రబాబు మీద మాజీ మంత్రి పేర్ని నాని ఘాటైన విమర్శలు చేశారు. చంద్రబాబుకు పేదల మీద ప్రేమ ఇప్పుడొచ్చిందా అని ప్రశ్నించారు. వృద్దులు, వికలాంగులకు పెన్షన్ అందకుండా అడ్డుకున్న చంద్రబాబు ఇప్పుడు సచివాలయ సిబ్బందిని వాడుకొమ్మని ప్రభుత్వానికి సలహా ఇస్తున్నాడని, ఒకప్పుడు సచివాలయ ఉద్యోగాలు అసలు ప్రభుత్వ ఉద్యోగాలే కాదన్న చంద్రబాబు ఇప్పుడు పెన్షన్ పంపిణీ కోసం వారిని వాడుకొమ్మని ఎలా చెబుతారని ప్రశ్నించారు. వాలంటీర్ వ్యవస్థ నోరు పారేసుకున్న చంద్రబాబు ఇప్పుడు వాలంటీర్ వ్యవస్థను అడ్డుకోవద్దని ఈసీకి లేఖ ఎలా రాస్తారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో ఎన్నికలకు పసుపు కుంకుమ డబ్బులు పంచుతుంటే తాము అడ్డుకోలేదని, జన్మ భూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు డబ్బులు పంచినా కూడా అడ్డుకోలేదని అన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పెన్షన్లపై దొంగ నాటకాలు ఆడుతున్నారని మాజీ మంత్రి పేర్ని నాని ధ్వజమెత్తారు. చంద్రబాబుకు పేదలపై ప్రేమ ఇప్పుడొచ్చిందా అని మండిపడ్డారు. గతంలో రైతు రుణమాఫీ చేస్తామని చెప్పి ఎగ్గొట్టారని విమర్శించారు.

బాబు ఏనాడు సచివాలయం గుమ్మం తొక్కలేదని దుయ్యబట్టారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్లు ఇచ్చిన ఘన చరిత్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిదని కొనియాడారు. 2019 ఎన్నికల సమయంలో రైతుకు జన్మభూమి కమిటీ ద్వారా డబ్బులు పంచుతున్నా తాము అడ్డుకోలేదన్నారు. జన్మభూమి కమిటీల ద్వారా టీడీపీ కార్యకర్తలకు పంచుకున్నారని ప్రస్తావించారు. పసుపు కుంకుమ పేరుతో డబ్బులు వేసినా ఆపాలని తాము ఈసీకి ఫిర్యాదు చేయలేదని చెప్పారు. ఇప్పుడు ఈసీ దగ్గర పెద్ద పెద్ద ఉపన్యాసాలు ఇస్తున్నారని దుయ్యబట్టారు. తాము ఒక్క ప్రభుత్వ ఉద్యోగం కూడా ఇవ్వలేదని ఇన్నాళ్లు ఆరోపించారని.. ఇప్పుడు లక్షా 60 వేల మంది సచివాలయ ఉద్యోగులు ఉన్నారని వాళ్లే చెబుతున్నారని అన్నారు. మరి ఈ సచివాలయ ఉద్యోగులంతా ఎక్కడి నుంచి వచ్చారని ప్రశ్నించారు. ఒక్క ఉద్యోగం ఇవ్వలేదన్న పాపపు నోళ్లతోనే లక్షా 60 వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు చెప్పాల్సి వచ్చిందని పేర్కొన్నారు.వైఎస్ జగన్ సీఎం అయ్యాక 2 లక్షల మందికి పైగా ఉద్యోగాలిచ్చారని పేర్ని నాని తెలిపారు. జగన్ ప్రభుత్వంలోనే యువతకు లంచాలు లేకుండా ఉద్యోగాలు వచ్చాయన్నారు. చంద్రబాబు సిగ్గు లేకుండా జగన్ ప్రభుత్వంపై నిందలు వేస్తున్నారని విమర్శించారు. ఐదేళ్ల పరిపాలన చూసి ఓటేస్తారా లేక చివరి 2 నెలలు పెన్షన్లు ఎవరిచ్చారో చూసి ఓటేస్తారా అని మండిపడ్డారు.

## రఘురామ కోసం
## సీటు మార్చే యత్నం

**నర్సాపురం బదులు ఏలూరు ఇచ్చే ప్రతిపాదన**

**యనమల కుటుంబానికి అత్యధిక సీట్లపై పార్టీలో చర్చ**

**అనపర్తి కోసం పట్టుబడుతున్న నల్లమిల్లి**

**బిజెపితో చర్చలు జరుపుతున్న టిడిపి**

**అమరావతి:** నర్సాపురం నుంచి టిడిపి అభ్యర్థిగా ప్రస్తుత ఎంపి రఘురామ కృష్ణంరాజును పోటీ చేయేంచేందుకు టిడిపి మల్లగుల్లాలు పడుతోంది. పొత్తులో భాగంగా ఈ సీటు బిజెపి ఖాతాలో పడింది. ఈ క్రమంలో బీజేపీ తీసుకున్న సీట్లలో కొన్ని మార్పు, చేర్పులు కనిపించబోతున్నట్లుగా తెలుస్తోంది. ముఖ్యంగా నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గం విషయంలో బీజేపీ, టీడీపీ మధ్య చర్చలు జరుగుతున్నాయి. రఘురామకృష్ణరాజును ఎట్టి పరిస్థితుల్లోనూ పోటీకి నిలబెట్టాలని ప్రయత్నిస్తున్న టీడీపీ .. బీజేపీ హైకమాండ్ ముందు ఓ ప్రతిపాదన పెట్టినట్లుగా తెలుస్తోంది. ఏలూరు ఎంపీ సీటును తీసుకుని.. నర్సాపురం ఎంపీ సీటును టీడీపీకి ఇచ్చేయాలని అడుగుతున్నారు. ప్రస్తుతం ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. ఈ విషయంపై స్పష్టత ఉండబట్టే.. రఘురామకృష్ణరాజు తానుపోటీలో ఉంటానని గట్టి

నమ్మకంతో ఉన్నట్లుగా తెలుస్తోంది. ఏలూరు నుంచి టీడీపీ పుట్టా మహేష్ యాదవ్‌కు సీటు ఇచ్చింది. ఆయన యనమల అల్లుడు. పుట్టా సుధాకర్ యాదవ్ కుమారుడు. ఆయన కడప జిల్లా మైదుకూరు నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్నారు. యనమల కుమార్తె తుని నుంచి పోటీ చేస్తోంది. ఇలాంటి సమయంలో మహేష్ యాదవ్‌కు టిక్కెట్ ఇవ్వాల్సినంత అవసరం ఏముందన్న చర్చ ఆ పార్టీలో జరిగింది. ఏలూరులో బీసీకి ఇవ్వాలని నిర్ణయించుకున్నారు.. చివరికి మహేష్ యాదవ్ మాత్రమే కనిపించారు. నిజానికి ఏలూరు సీటు బీజేపీ తీసుకుంటుందన్న చర్చ మొదట్లో నడిచింది. తర్వాత టీడీపీ ఖాతాలోకి వచ్చింది. నర్సాపురం టిక్కెట్ రఘురామకు బీజేపీ కేటాయించి ఉంటే అసలు సమస్య వచ్చేది కాదు. బీజేపీ అంతర్గత రాజకీయాల కారణంగా ఈ సమస్య ఉత్పన్నమయింది. రఘురామకు టిక్కెట్ కేటాయించేలేము అనుకున్నప్పుడు.. వేరే నియోజకవర్గాన్ని బీజేపీ ఆప్షన్ గా తీసుకున్నట్లయితే బాగుండేదన్న అభిప్రాయం ఉంది. రఘురామకు టిక్కెట్ ఇవ్వకపోవడం.. జగన్ కు బలం అన్న పరిస్థితి రావడంతో టీడీపీ ఆయనను నిలబెట్టాలని నిర్ణయించుకుంది. ఈ అంశంపై చర్చలు జరుగుతున్నాయి. టీడీపీ, బీజేపీ, జనసేన పొత్తులో భాగంగా సీట్ల ఖరారులో ముఖ్య నేతలు సీట్లు కోల్పోయారు. టీడీపీ 144 అసెంబ్లీ స్థానాల నుంచి పోటీ చేస్తోంది. ఇప్పటికే సీట్లకు అభ్యర్దులను ఖరారు చేసింది. టీడీపీ నుంచి అనపర్తి సీటు దక్కించుకున్న నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ప్రచారం చేసుకుంటున్న వేళ అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అనపర్తి సీటు పొత్తులో భాగంగా బీజేపీకి దక్కింది. అక్కడ నుంచి బీజేపీ తమ అభ్యర్దిని ప్రకటించింది. దీంతో, నల్లిమిల్లి రామకృష్ణారెడ్డి తో పాటుగా ఆయన మద్దతు దారులు ఆగ్రహం వ్యక్తం చేసారు. తాను స్వతంత్రంగా పోటీ చేసేందుకు రామకృష్ణారెడ్డి సిద్దమయ్యారు. నియోజకవర్గ పరిధిలో ప్రచారం ప్రారంభించారు. ఆనపర్తిలో బీజేపీ అభ్యర్ధి చాలా బలహీనంగా ఉన్నారు. రెండు రోజుల్లో రామకృష్ణారెడ్డికి అనుకూలమైన నిర్ణయం తీసుకుంటానని చెప్పినట్లు సమాచారం. బీజేపీ అనపర్తి సీటు వదులుకోవాలంటే అదే జిల్లాలో మరో స్థానం కోరుతున్నట్లు పార్టీ నేతల్లో చర్చ సాగుతోంది. రాజమండ్రి సిటీ లేదా రూరల్ ఇవ్వాలనేది బీజేపీ నేతల తాజా డిమాండ్‌గా చెబుతున్నారు. దీని పైన చంద్రబాబు తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. రామకృష్ణారెడ్డికి భవిష్యత్ పైన హామీ ఇస్తార..లేక..సీటు మార్పు చేసి బీజేపీకి మరో స్థానం కేటాయిస్తారా అనేది ఇప్పుడు గోదావరి జిల్లా రాజకీయాల్లో ఆసక్తి కరంగా మారుతోంది. అయితే పట్టుదలకు పోయి ఓడిపోవడం కన్నా.. టీడీపీ నుంచి రామకృష్ణారెడ్డి పోటీ చేయడమే మంచిదన్న వాదన వినిపిస్తోంది. ఆయన బీజేపీ నుంచి పోటీ చేయమన్న ప్రతిపాదన వచ్చినా.. నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అంగీకరించలేదని చెబుతున్నారు. అనకాపల్లి జిల్లా ఎంపీ స్థానం పరిధిలో ఉన్న రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో అభ్యర్థుల మార్పు తథ్యమనే ప్రచారం జరుగుతోంది. ఈ వార్త అనకాపల్లి రాజకీయవర్గాల్లో సంచలనం సృష్టిస్తోంది. అనకాపల్లి ఎంపీ నియోజవర్గ పరిధిలో ఉన్న యలమంచిలి, మాడుగుల స్థానాల్లో అభ్యర్థుల్ని మార్చనున్నట్టుగా ముమ్మర ప్రచారం సాగుతోంది. ఈ మేరకు అధిష్టానం రంగంలోకి దిగిందనే వార్తలు వినిపిస్తున్నాయి. మాడుగుల స్థానాన్ని టీడీపీ నుంచి పైలా ప్రసాద్‌కు కేటాయించారు. అయితే తొలి నుంచీ పైలా ప్రసాద్ అభ్యర్థిత్వంపై స్థానికంగా వ్యతిరేకత వస్తూనే ఉంది. దీంతో అభ్యర్థిని మారుస్తారనే ప్రచారం తొలిరోజు నుంచీ మొదలైంది. తాజాగా బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ కూడా ఇదే అభిప్రాయాన్ని టీడీపీ అధిష్టానానికి చేరవేసినట్లు సమాచారం. ఈ క్రమంలోనే మాడుగుల స్థానాన్ని బండారు సత్యనారాయణమూర్తికి కేటాయించాలని కూడా సీఎం రమేష్ సూచించినట్టుగా తెలిసింది. ఈ మేరకు బండారు సత్యనారాయణమూర్తికి ఇప్పటికే అధిష్టానం నుంచి పిలుపు వచ్చినట్లు సమాచారం. మాడుగుల స్థానాన్ని బండారు సత్యనారాయణమూర్తికి కేటాయిస్తే అటు ఎంపీ, ఇటు అసెంబ్లీ స్థానాలకు ప్రయోజనం ఉంటుందని సీఎం రమేష్ యోచిస్తున్నారని సమాచారం. అలాగే ఇప్పటికే అలక మీద ఉన్న బండారు సత్యనారాయణమూర్తికి న్యాయం చేసినట్టు అవుతుందని భావిస్తున్నారు. యలమంచిలి నుంచి జనసేన అభ్యర్థిగా సుందరపు విజయ్‌కుమార్ బరిలో ఉన్నారు. కానీ విజయ్‌కుమార్ ఈ స్థానంలో గట్టిపోటీ ఇవ్వలేకపోతున్నారని బీజేపీ ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ భావిస్తున్నారు. యలమంచిలి సీటు విషయంలో పరిశీలించి తదుపరి నిర్ణయం నిమిత్తం ఏం చేయాలో తేల్చాలని జనసేన నేత కొణతాల రామకృష్ణ, టీడీపీ నేత పీలా గోవింద్ సత్యనారాయణలకు బాధ్యతలు అప్పగించినట్టుగా తెలిసింది. రెండు రోజుల్లోగా దీనిపై స్పష్టత ఇవ్వాలని కోరినట్టుగా తెలిసింది. మరోవైపు ఎలమంచిలి సీట్ నుంచి బీజేపీ అభ్యర్థి పోటీ చేయడానికి భావిస్తున్నట్లు ప్రచారం... కాపు సామాజిక వర్గానికి చెందిన నేతను ఇక్కడి నుంచి బరిలో నిలపాలని భావిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో యలమంచిలి స్థానాన్ని మార్పు చేయడం కచ్చితంగా జరుగుతుందని తెలిసింది. సీఎం రమేష్ ఒత్తిడి మేరకు హుటాహుటిన టీడీపీ, బిజెపి , జనసేన అధిష్టానం ఈ రెండు సీట్లపై దృష్టి సారించిందనే ప్రచారం సాగుతోంది. వీటిపై ఒకటి, రెండు రోజుల్లోనే ఓ స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఎలా

# లక్షల్లో పెట్టుబడితో కోట్లల్లో లాభం..

మీరు స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్ట్ చేస్తున్నారా? అయితే ఇక్కడ కాస్త రిస్క్ ఎక్కువగా ఉంటుంది. అందుకే.. స్టాక్ మార్కెట్‌కు ప్రత్యామ్నాయంగా.. దీనితో పోలిస్తే రిస్క్ తక్కువగా ఉండేందుకు మ్యూచువల్ ఫండ్లను ఎంచుకోవచ్చు. దీర్ఘకాలంలో దీంట్లో బంపర్ రిటర్న్స్ కూడా అందుకునే అవకాశం ఉంటుంది. మీ పిల్లల పైచదువులు, పెళ్లిళ్ల కోసం అద్భుతంగా సంపాదించొచ్చు. ఇటీవలి కాలంలో రిటర్న్స్ ఇచ్చిన మంచి ఫండ్ స్కీమ్స్ గురించి చూద్దాం. మ్యూచువల్ ఫండ్లలో చాలా మంది ఇన్వెస్ట్ చేస్తుంటారు. స్టాక్ మార్కెట్లతో చూస్తే ఇక్కడ రిస్క్ అనేది కాస్త తక్కువగానే ఉంటుంది. లాంగ్ టర్మ్‌లో అద్భుతమైన రిటర్న్స్ అందించే ఎన్నో ఫండ్ స్కీమ్స్ ఇందులో ఉంటాయి. వీటిల్లో స్మాల్, మిడ్ క్యాప్, లార్జ్ క్యాప్ ఇలా పలు రకాల ఫండ్ ఇండెక్స్‌లు ఉంటాయి. ఇక ఇక్కడ కూడా మ్యూచువల్ ఫండ్ మేనేజర్లు.. మన దగ్గర నిధులు తీసుకొని.. షేర్లు, బాండ్లు, ఇతర సెక్యూరిటీల్లో పెట్టుబడి రూపంలో పెడుతుంటారు. అంటే నేరుగా మనం స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టట్లేదన్నమాట. అందుకే రిస్క్ తక్కువగా ఉంటుంది. ఇంకా మ్యూచువల్ ఫండ్లలో అతిపెద్ద బెనిఫిట్ ఏంటంటే.. కాంపౌండ్ ఇంట్రెస్ట్. అవును.. కాంపౌండింగ్‌తో భారీగా లాభాలు పొందొచ్చు. దీని వల్ల ఏటా సంపద పెరుగుతూనే ఉంటుంది.



ఇక వీలైనంత త్వరగా ఈ పథకాల్లో చేరితే.. మీ పిల్లల ఉన్నత చదువులు, వివాహాల కోసం పెద్ద మొత్తంలో నిధి సమకూర్చే అవకాశం ఉంటుంది. వారి కోసం టాప్-10 మ్యూచువల్ ఫండ్ పథకాల లిస్ట్ చూద్దాం. గత 21 సంవత్సరాల్లో వీటి పెర్ఫామెన్స్, రిటర్న్స్ ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. నెలకు రూ. 12,500 లేదా సంవత్సరానికి రూ. 1.50 లక్షల చొప్పున 21 ఏళ్లకు రూ. 31.50 లక్షల పెట్టుబడి అవుతుంది. దీనిపై రిటర్న్స్ ఎలా ఉన్నాయో చూడండి. ఎస్‌బీఐ స్మాల్ క్యాప్ ఫండ్- దీంట్లో యావరేజ్‌గా 27.24 శాతం చొప్పున రిటర్న్స్ పొందారు ఇన్వెస్టర్లు. ఇలా మొత్తం 21 ఏళ్ల కాలవ్యవధిలో రూ. 31.50 లక్షల పెట్టుబడిపై రూ. 16.05 కోట్ల రిటర్న్స్ పొందడం విశేషం.

౧౧ యాక్సిస్ స్మాల్ క్యాప్ ఫండ్- ఇక్కడ ఇన్వెస్టర్లు సగటున 24.50 శాతం మేర రిటర్న్స్ అందుకోగా.. 21 ఏళ్ల కాలానికి మీ పెట్టుబడి రూ. 31.50 లక్షలపై చేతికి రూ. 10.11 కోట్లు వచ్చాయి. మిరాయ్ అసెట్ లార్జ్ అండ్ మిడ్‌క్యాప్ ఫండ్- ఇక్కడ యావరేజ్‌గా 23.82 శాతం మేర రాబడి అందుకోగా.. 21 సంవత్సరాల వ్యవధిలో రూ. 31.50 లక్షల పెట్టుబడికి రిటర్న్స్ రూ. 9.03 కోట్ల రిటర్న్స్ అందుకున్నారు. క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్- దీంట్లో సగటున 23.61 శాతం చొప్పున రిటర్న్స్ అందుకోగా.. మీ పెట్టుబడిపై చేతికి రూ. 8.72 కోట్లు పొందారు. మోతీలాల్ ఓస్వాల్ మిడ్ క్యాప్ ఫండ్- ఇది కూడా బంపర్ రిటర్న్స్ అందిం చింది. 23.54 శాతం చొప్పున రిటర్న్స్ రాగా.. మీ రూ. 31.50 లక్షల ఇన్వెస్ట్‌మెంట్‌ను మెచ్యూరిటీకి రూ. 8.62 కోట్లు చేయడం విశేషం. కనరా రాబెకో ఎమర్జింగ్ ఈక్విటస్ ఫండ్- ఇక్కడ యావరేజ్ యాన్యువల్ రిటర్న్స్ 22.71 శాతంగా ఉంది. దీంతో 21 ఏళ్లకుగానూ రూ. 31.50 లక్షల పెట్టుబడిని మెచ్యూరిటీకి రూ. 7.51 కోట్లు చేసింది. టాటా మిడ్ క్యాప్ గ్రోత్ ఫండ్- దీంట్లో వార్షికంగా సగటున 22.06 శాతం చొప్పున రిటర్న్స్ వచ్చాయి. 21 సంవత్సరాలకు రూ. 31.50 లక్షల పెట్టుబడితో రూ. 6.75 కోట్లు పొందారు. మిడ్ క్యాప్ ఫండ్- వార్షికంగా దీంట్లో 21.85 శాతం చొప్పున రిటర్న్స్ వచ్చాయి. ఇక్కడ రూ. 31.50 లక్షల పెట్టుబడిని రూ. 6.52 కోట్లు చేసింది. నిప్పన్ ఇండియా లార్జ్ క్యాప్ ఫండ్- ఇది కూడా ఇన్వెస్టర్లకు లాంగ్ టర్మ్‌లో అదిరిపోయే లాభాల్ని అందించింది. 18.28 శాతం చొప్పున వార్షిక రిటర్న్స్ ఇవ్వగా రూ. 31.50 లక్షల పెట్టుబడిపై రూ. 3.67 కోట్లు అందుకున్నారు. ౧౧ బరోడా %దీచ్రూ% పారిబస్ లార్జ్ క్యాప్ ఫండ్- దీంట్లో వార్షికంగా చూస్తే సగటున 17.49 శాతం మేర రిటర్న్స్ రాగా.. 21 ఏళ్లకు రూ. 31.50 లక్షల పెట్టుబడితో రూ. 3.24 కోట్లు పొందారు.

# హౌస్ రెంట్ అలవెన్స్ కోసం ఉద్యోగుల అడ్డదారులు..

చెల్లింపుదారులకు మార్చి 31 ముఖ్యమైన డేట్‌గా చెప్పొచ్చు. ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. దీంతో పన్నును తగ్గించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటారు. అవసరమైన అన్ని అవకాశాల్ని పరిశీలిస్తుంటారు. అయితే ఇదే క్రమంలో హౌస్ రెంట్ అలవెన్స్ కోసం చాలా మంది ఉద్యోగులు అడ్డదారులు తొక్కుతున్నట్లు తెలుస్తోంది. అలాంటి చాలా మందిని గుర్తించిన ఐటీ శాఖ.. వారిపై చర్యలకు ఉపక్రమించ నుంది. గుర్తించింది. పన్ను మినహాయింపు కోసం పాన్ కార్డుల్ని అనధికారికంగా వినియోగించి సరికొత్త మోసాలకు పాల్పడుతు న్నట్లు తెలిసింది. అద్దె ఇంట్లో నివసించనప్ప టికీ.. కేవలం పన్ను నుంచి తప్పించుకునేందుకు ఇతరుల పాన్ కార్డుల్ని అనధికారికంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించింది. ఇలా దాదాపు 8 నుంచి 10 వేల కేసుల్ని గుర్తించినట్లు.. ఐటీ శాఖ వర్గాలు వెల్లడించాయి. సదరు కథనాలు ఆంగ్ల మీడియాల్లో వస్తున్నాయి. అద్దె ఇంట్లో ఉంటున్న వారు రెంటల్ అగ్రిమెంట్ చూయించి పన్ను మినహాయింపు పొందొచ్చు. కొందరు వ్యక్తులు.. తాము అద్దెకు లేకున్నా అద్దె చెల్లిస్తున్నట్లు పేర్కొనడం వెలుగులోకి వచ్చింది. దీని కోసం వారు ఇతరుల పాన్ కార్డుల్ని అన్ అఫీషియల్‌గా వినియోగిస్తున్నట్లు తేలింది. అంటే పాన్ కార్డు హోల్డర్‌కు తన పేరు మీద అద్దె ఆదాయం వస్తున్నట్లు కూడా తెలియదన్నమాట.



పన్ను మినహాయింపు కోసం పాన్ కార్డుల్ని అనధికారికంగా వినియో గించి సరికొత్త మోసాలకు పాల్పడుతు న్నట్లు తెలిసింది. అద్దె ఇంట్లో నివసించనప్ప టికీ.. కేవలం పన్ను నుంచి తప్పించుకునేందుకు ఇతరుల పాన్ కార్డుల్ని అనధికారికంగా ఉపయోగిస్తున్నట్లు గుర్తించింది. ఇలా దాదాపు 8 నుంచి 10 వేల కేసుల్ని గుర్తించినట్లు.. ఐటీ శాఖ వర్గాలు వెల్లడించాయి. సదరు కథనాలు ఆంగ్ల మీడియాల్లో వస్తున్నాయి.

కోటి రూపాయల రెంట్ రిసిప్ట్‌ను ఒక వ్యక్తి పెట్టడంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చిందని తెలిపాయి ఐటీ శాఖ వర్గాలు. సదరు పాన్ కార్డు దారుడిని ఆరా తీస్తే.. తనకు ఎలాంటి అద్దె రావట్లేదని పేర్కొనగా ఈ వ్యవహారం బయటికి వచ్చింది. టాక్స్ డిడక్షన్ కోసమే కొందరు ఉద్యోగులు ఈ తరహాలో తప్పుదారి పడుతున్నట్లు తెలిసింది. పాన్ కార్డు ఇలా మిస్-యూజ్ అవుతుండటంతో ఐటీ శాఖ దర్యాప్తు కోసం సిద్ధమైంది. ఎవరైతే తప్పుడు టాక్స్ క్లెయిమ్స్ దాఖలు చేశారో.. వారిపై గురి పెట్టనుందని సదరు వర్గాలు తెలిపాయి. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారా? లేదా అనేది తెలియాల్సి ఉంది. నెలవారీగా అద్దె రూ. 50 వేలు, వార్షికంగా రూ. 6 లక్షలు ఉన్నప్పుడు మాత్రమే.. మూలం వద్ద కోత ఉంటుంది. సరిగ్గా ఇదే అదునుగా రెంట్ ఇన్‌కంపై పన్ను కట్టకుండా కొందరు దీన్ని దుర్వినియోగం చేస్తున్నట్లు పేర్కొంటున్నారు నిపుణులు. నిత్యజీవితంలో జరిగే ఆర్థిక లావాదేవీలన్నీ పాన్ కార్డుతో ముడిపడి ఉంటాయి. ఒకప్పటితో పోలిస్తే సాంకేతికత కూడా అభివృద్ధి చెందింది. టాక్స్ నుంచి తప్పించుకునేందుకు ఎవరైనా అక్రమాలకు పాల్పడినట్లయితే ఐటీ శాఖ ఇట్టే పట్టేస్తుందని చెబుతున్నారు నిపుణులు. పన్ను విషయం పక్కనబెడితే.. ఒకవేళ ఐటీ శాఖ చిక్కితే భారీ ఫైన్‌తో పాటు.. న్యాయపరంగా చిక్కులు కూడా ఎదుర్కోవాల్సి ఉంటుంది హెచ్చరిస్తున్నారు. ఒకవేళ తల్లిదండ్రులకు అద్దె ఆదాయం చెల్లించాల్సిన వారు కూడా చెక్ లేదా ఇతర ఏదైనా ఎలక్ట్రానిక్ పద్ధతిలో చెల్లించాలని సూచిస్తున్నారు. అద్దె అందుకుంటున్న వారు కూడా ఇంత మొత్తాన్ని తమ అద్దె ఆదాయంలో చూపించాల్సి ఉంటుందని చెబుతున్నారు.

# రేట్లు ఎంతున్నా ఎగబడి కొంటున్నారు..

ఇల్లు కొనుగోలుచేసే వారి అభిరుచులు మారిపోతున్నాయి. ఎప్పటికప్పుడు సరికొత్తగా ఆలోచిస్తున్నారు. అందుకు తగ్గట్లుగానే కొనడం చేస్తున్నారు. నివాసానికి మాత్రమే కాకుండా.. ఆ ఇంట్లో సకల సౌకర్యాలు ఉండాలని చూస్తున్నారు. ఇప్పుడు లగ్జరీ ఇళ్లకు డిమాండ్ విపరీతంగా పెరిగిపోయింది. ఈ మేరకు తాజాగా జేఎల్‌ఎల్ ఇండియా ఒక రిపోర్ట్ విడుదల చేసింది.

రియల్ ఎస్టేట్‌కు డిమాండ్ ఎప్పటికప్పుడు పెరిగిపోతూనే ఉంది. కరోనా తర్వాతి కాలంలో ముఖ్యంగా భూముల ధరలు, ఫ్లాట్ల ధరలు భారీగా పెరుగుతున్న సంగతి తెలిసే ఉంటుంది. ఇంకా ఇదే సమయంలో రెంట్లు కూడా పెరిగాయి. అయితే రేట్లు ఎంతలా పెరుగుతున్నా.. కొనుగోలు దారులు మాత్రం అస్సలు తగ్గట్లేదు. ఇంకా ఎక్కువే పెట్టి ఇళ్లు కొనుగోలు చేసేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. నివాసం ఉండేందుకు మాత్రమే అని చూడట్లేదు. అందులోనే అన్ని రకాల సౌకర్యాలు ఉండాలని కోరుకుంటున్నారు. దీంతో ఆర్థిక స్థోమత ఉన్న వ్యక్తులు.. లగ్జరీ ఇళ్ల కొనుగోలుకు మొగ్గుచూపుతున్నారు. ఇప్పుడు రూ. 50 కోట్లు అంతకంటే ఎక్కువ విలువైన ఇళ్లను కొనే వారి సంఖ్య పెరిగింది.

తాజాగా ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ జేఎల్‌ఎల్ ఇండియా విడుదల చేసిన రిపోర్ట్ ప్రకారం.. భారత్‌లో లగ్జరీ రియల్ ఎస్టేట్ మార్కెట్ విపరీతంగా పుంజుకుంది. రూ. 50 కోట్లు లేదా అంతకుమించి ధరలు ఉన్న విలాసవంతమైన (లగ్జరీ) ఇళ్ల విక్రయాలు 2023లో ఏకంగా 51 శాతం పెరిగిందని తెలిపింది జేఎల్‌ఎల్ ఇండియా. ఇళ్ల సంఖ్య మాత్రం 55 శాతం పెరిగింది.

ఇక 2023 సంవత్సరంలో అమ్ముడైన మొత్తం 45 లగ్జరీ ఇళ్ల విలువ రూ. 4319 కోట్లుగా ఉన్నట్లు పేర్కొంది జేఎల్‌ఎల్ ఇండియా. 2022లో ఈ లగ్జరీ ఇళ్ల విక్రయాల విలువ రూ. 2859 కోట్లుగా ఉండేది. గతేడాదితో పోలిస్తే విలువ 55 శాతం పుంజుకుంది. ఇక 2023లో మొత్తం 45 లగ్జరీ ఇళ్లు అమ్ముడుపోగా.. ఈ సంఖ్య 2022లో 29 గానే ఉంది. ఇక ఈ 45 లగ్జరీ ఇళ్లల్లో.. 58 శాతం అపార్ట్‌మెంట్లు కాగా.. మిగతా వాటా బంగ్లాలది. ఇక ఈ మొత్తం లగ్జరీ హౌసింగ్ మార్కెట్లో.. దేశంలోనే అతిపెద్ద రెసిడెన్షియల్ మార్కెట్ ఉన్న ముంబై వాటానే ఎక్కువ. మొత్తం 45 కు గానూ.. కనీసం 29 లగ్జరీ ఇళ్ల విక్రయాలు ముంబైలోని జరిగాయి. దీని విలువ సుమారు రూ. 3031 కోట్లుగా అంచనా. తర్వాత 12 లగ్జరీ ఇళ్లతో ఢిల్లీ-రెండో స్థానంలో ఉంది. దీని విలువ రూ .1043 కోట్లు. ఇక బెంగళూరులో ఇలాంటి విక్రయాలు 4 జరగ్గా.. విలువ రూ. 245 కోట్లుగా నమోదైంది. అత్యంత సంపన్నుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉండటంతోనే.. లగ్జరీ ఇళ్ల విక్రయాలు పెరిగినట్లు చెప్పారు జేఎల్‌ఎల్ ఇండియా రీసెర్చ్ హెడ్ డా.సమంతక్ దాస్. అమ్ముడైన మొత్తం 45 లగ్జరీ ఇళ్లల్లో.. రూ. 100 కోట్లు లేదా అంతకుమించిన ధరలు ఉన్న ఇళ్ల సంఖ్య 14గా ఉన్నట్లు వెల్లడించారు. వీటిల్లో ఎక్కువ అమ్మకాలు ముంబైలోనే జరిగాయని.. విలాసవంతమైన ఆస్తులపై సంపన్నులకు క్రమంగా విశ్వాసం పెరుగుతున్న నేపథ్యంలోనే భవిష్యత్తులో లగ్జరీ ఇళ్ల అమ్మకాలు పెరగొచ్చని అన్నారు.

# అరుణాచల్‌లోని 30 ప్రాంతాలకు కొత్త పేర్లు

సరిహద్దుల్లో పాకిస్థాన్ కంటే చైనా నుంచే భారత్ ముప్పును ఎదుర్కొంటోంది. భారత్‌తో సుదీర్ఘ సరిహద్దును పంచుకుంటున్న చైనా.. మన ప్రాంతాలను కబ్జా చేయడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉంది. భారత్‌లో అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్‌ను తమదంటూ వితండ వాదనలు వినిపిస్తోంది. ఈ విషయంలో తెంపరితనం ప్రదర్శిస్తోంది. చైనా దుందుడుకు వైఖరి రోజురోజుకూ పెరిగిపోతోంది. తాము ఉల్లంఘనలకు పాల్పడినా భారత్ మిన్నకుంటుందనేది చైనా భావన. కానీ, డ్రాగన్‌కు భారత్ అంతే రీతిలో సమాధానం ఇస్తోంది. సరిహద్దుల్లో పొరుగు దేశం చైనా మరోసారి బరితెగించింది. భారత్‌లో

మే 1 నుంచి ఈ కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు గ్లోబల్ టైమ్స్ తెలిపింది. 'కొత్త పేర్లు మే 1, 2024 నుంచి అమల్లోకి వస్తాయి.. చైనా ప్రాదేశిక, సార్వభౌమ హక్కులకు హానికలిగించే విదేశీ భాషలలోని స్థలాల పేర్లను తమ అనుమతి లేకుండా నేరుగా కోట్ చేయడం లేదా అనువదించడం కుదరదు' అని పేర్కొంది.



అంతర్భాగమైన అరుణాచల్ ప్రదేశ్ తమదేనని వాదిస్తోన్న చైనా.. అక్కడి ప్రాంతాలకు అధికారి కంగా పేర్లు పెట్టింది. ఈ మేరకు చైనా పౌర వ్యవహారాల శాఖ ఇటీవల ఈ కొత్త పేర్లను విడుదల చేసినట్లు చైనా అధికార పత్రిక 'గ్లోబల్ టైమ్స్' ఓ కథనం ప్రచురించింది. కొత్తగా అరుణాచల్‌లోని మొత్తం 30 ప్రాంతాలకు పేర్లను పెట్టినట్లు సమాచారం. వీటిల్లో 11 నివాస ప్రాంతాలు, 12 పర్వతాలు, నాలుగు నదులు, ఒక సరస్సు, ఒక పర్వత మార్గం, కొంత భూభాగం ఉన్నాయని ఆ కథనం పేర్కొంది. కానీ, ఆ పేర్లు ఏంటనే దానిపై స్పష్టత లేనప్పటికీ.. చైనీస్ క్యారెక్టర్లు, టిబెటన్, పిన్‌యిన్ భాషల్లో వీటిని పెట్టినట్లు సమాచారం. చైనా క్యాబినెట్ నిర్ణయం మేరకు 'జాంగ్‌నన్‌లోని భూభాగాల' పేరుతో కొత్త జాబితాను ఆ దేశం విడుదల చేసింది. మే 1 నుంచి ఈ కొత్త పేర్లు అమల్లోకి రానున్నట్లు గ్లోబల్ టైమ్స్ తెలిపింది. 'కొత్త పేర్లు మే 1, 2024 నుంచి అమల్లోకి వస్తాయి.. చైనా ప్రాదేశిక, సార్వభౌమ హక్కులకు హానికలిగించే విదేశీ భాషలలోని స్థలాల పేర్లను తమ అనుమతి లేకుండా నేరుగా కోట్ చేయడం లేదా అనువదించడం కుదరదు' అని పేర్కొంది. ఇరు దేశాల మధ్య సరిహద్దు వివాదం కొనసాగుతున్న వేళ.. ఈ పరిణామం చోటుచేసుకుంది. అరుణాచల్ ప్రదేశ్‌ను తమ భూభాగమని వాదించే చైనా... ఆ ప్రాంతాన్ని 'జాంగ్‌నన్' అని పిలుస్తోంది. అక్కడి ప్రాంతాలకు చైనా ఇలా పేర్లను సూచించడం ఇది నాలుగోసారి కావడం గమనార్హం. 2017లో తొలిసారిగా 6 ప్రాంతాలకు చైనీస్ పేర్లను పెట్టిన డ్రాగన్. ఆ తర్వాత 2021లో 15 ప్రాంతాలకు రెండోసారి పేర్లు పెట్టింది. అలాగే, గతేడాది ఏప్రిల్‌లో 11 ప్రాంతాలకు చైనీస్, టిబెటన్, రోమన్ అక్షరాలతో కూడిన పిన్‌యిన్ భాషల్లో అధికారిక పేర్లను సూచించింది. తాజాగా, మరో 30 ప్రాంతాలకు కొత్త పేర్లను పెట్టింది. కాగా, చైనా తీరును గతంలోనే భారత్ తీవ్రంగా ఎండగట్టింది. పేర్లు మార్చినంత మాత్రాన ఆ ప్రాంతాలు భారత్‌లో భాగం కాకుండా పోవని, నిజాన్ని మార్చలేరని తేల్చిచెప్పింది. అరుణాచల్ ఎప్పటికీ తమ దేశంలో అంతర్భాగమేనని పునరుద్ఘాటించింది. మరోవైపు, అరుణాచల్ ప్రదేశ్‌లో భారత్ నేతల పర్యటనలపై కూడా చైనా అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. ఇటీవల ఆ రాష్ట్రంలో మోదీ పర్యటించడంపై దౌత్యపరమైన నిరసన తెలిపిన విషయం తెలిసిందే. దీనికి భారత్ దీటుగానే బదులిచ్చింది.

# బాల్టిమోర్ ప్రమాదంతో అమెరికాలో ఆర్థిక విపత్తు!

అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్‌లో మంగళవారం జరిగిన ఘోర నౌక ప్రమాదం ప్రపంచవ్యాప్తంగా వైరల్ అయింది. పటాప్‌స్కో నదిపై ఉన్న ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జిని ఆ నదిలో నుంచి వెళ్తున్న ఓ షిప్ ఢీకొట్టింది. దీంతో ఆ వంతెన కుప్పకూలిపోయింది. ఈ ఘటనలో ఆరుగురు చనిపోయారు. సింగపూర్ జెండాతో బాల్టిమోర్ నుంచి శ్రీలంక రాజధాని కొలంబోకు వెళ్తున్న ఆ షిప్.. ఫ్రాన్సిస్ స్కాట్ కీ బ్రిడ్జి పిల్లర్‌ను బలంగా ఢీకొట్టడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. గతవారం జరిగిన బాల్టిమోర్ వంతెన ప్రమాదంతో స్థానిక నౌకాశ్రయంలో కార్యకలాపాలు నిలిచిపోయినట్టు మేరీల్యాండ్ గవర్నర్ వెస్ మూర్ వెల్లడించారు. ఈ పరిణామాలు కేవలం బాల్టిమోర్, మేరీల్యాండ్‌లకే పరిమితం కాదని అమెరికా ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ఈ ఘటనను 'జాతీయ ఆర్థిక విపత్తు'గా అభివర్ణించారు. గతవారం బాల్టిమోర్‌లోని పటాప్‌స్కో నదిపై ఫ్రాన్సిస్ స్కాట్ కీ వంతెనను నౌక ఢీకొట్టి కూలిపోయిన విషయం తెలిసిందే. దీంతో అమెరికాలో అత్యంత రద్దీగా ఉండే పోర్టుల్లో ఒకటైన బాల్టిమోర్‌లో కార్యకలాపాలు నిలిచిపోయాయి. 'అమెరికాలో అత్యంత రద్దీగా ఉండే ఓడరేవుల్లో బాల్టిమోర్ ఒకటి.. గతేడాది ఈ పోర్టు నుంచి 11 లక్షల కంటెయినర్లు వెళ్లాయి.. కార్లు, ట్రక్కులు, వ్యవసాయ పరికరాల ఎగుమతులకు దేశవ్యాప్తంగా ఇదే అతిపెద్ద ఓడరేవు.. వంతెన కూలి ప్రస్తుతం కార్యాకలాపాలు నిలిచిపోవడంతో.. దీని ప్రభావం కేవలం మేరీల్యాండ్‌కే పరిమితం కాదు. కెంటకీలో రైతులు, ఒహియోలో ఆటో డీలర్లు, టెనెస్సీలో రెస్టారెంట్‌లపైనా కూడా ప్రభావం పడుతుంది.. ఈ నౌకాశ్రయం దేశ ఆర్థికాభివృద్ధిలో కీలకం. అందుకే వీలైనంత త్వరగా రాకపోకలు పునరుద్ధరించడం అవసరం... బాల్టిమోర్ నౌకాశ్రయం మా ఆర్థికవృద్ధికి దోహదపడుతుంది.. అమెరికా ఆర్థిక వ్యవస్థ మళ్లీ ముందుకెళ్లేందుకు సత్వర చర్యలు తీసుకున్నామని నిర్ధరించుకోవాలి' అని వెస్ మూర్ పేర్కొన్నారు.



మరోవైపు, బ్రిడ్జి శకలాలను తొలగించేందుకు అధికారులు తీవ్రంగా శ్రమిస్తున్నారు. వెయ్యి టన్నుల బరువులను ఎత్తగల భారీ క్రేన్‌ను రప్పించినట్లు మూర్ తెలిపారు. వంతెనను ఢీకొట్టిన నౌకపైనా 3 నుంచి 4 వేల టన్నుల బరువైన శకలాలు ఉన్నాయని, దీంతో అది అక్కడే చిక్కుకుపోయిం దని చెప్పారు. దాదాపు ఈఫిల్ టవర్ అంత పొడవైన ఆ భారీ నౌకను (984 అడుగులు)ను తరలించడం ప్రస్తుతం అత్యంత సవాల్‌తో కూడుకున్న పని అని పేర్కొన్నారు. ఇది చాలా క్లిష్టమైన ఆపరేషన్ అని తెలిపారు. ఘటనపై నేషనల్ ట్రాన్స్‌పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ దర్యాప్తు చేస్తోందని ఆయన వివరించారు. మార్చి 25న అర్ధరాత్రి దాటిన తర్వాత బాల్టిమోర్ వంతెనను నౌక ఢీకొట్టింది. ఈ నౌకలో ఆరుగురు భారతీ య సిబ్బంది ఉన్నారు. అయితే.. ప్రమాదాన్ని ముందే పసిగట్టి అధికారులను అప్రమత్తం చేయడంతో వంతెనపై రాకపోకలను నిలిపేయగలిగారు. దీని వల్ల ఎన్నో ప్రాణాలు నిలిచాయని, లేకుంటే ఆ చీకట్లో వంతెన కూలిపోయిన తర్వాత కూడా వాహనాలు దూసుకొచ్చి నీళ్లలో పడిపోయేవని వెస్ మూర్ అన్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ సైతం భారత సిబ్బందిపై ఇప్పటికే ప్రశంసలు కురిపించారు.

# సుప్రీంకోర్టులో కూడా బెయిల్ రాదు.. విపక్షాలకు మోదీ వార్నింగ్


రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్న కేంద్రంలోని మోదీ సర్కారు.. ప్రతిపక్షాలపై రాజకీయ కక్ష సాధింపులకు పాల్పడుతుందనే విమర్శలు చేస్తున్నాయి ఇండియా కూటమిలోని పార్టీలు ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, జేఎంఎం నేత హేమంత్ సోరెన్‌ల అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ ఆదివారం న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఆ కూటమి నేతలు ర్యాలీ చేపట్టారు. ఈ ర్యాలీపై ప్రధాని మోదీ ఎదురుదాడికి దిగారు. అవినీతికి వ్యతిరేకంగా తాను చర్యలు తీసుకుంటున్నందున కొంతమంది విస్తుపోతున్నారని మోదీ దుయ్యబట్టారు ప్రతిపక్ష కూటమి ఇండియాపై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి విరుచుకుపడ్డారు. తనపై చేస్తున్న దాడులు అవినీతి వ్యతిరేక పోరాటాన్ని ఆపలేవని, అక్రమాలకు పాల్పడిన వాళ్లపై వారి హోదాతో సంబంధం లేకుండా చర్యలు తీసుకుంటామని ప్రధాని ఉద్ఘాటించారు. ఉత్తర్ ప్రదేశ్‌లోని మీరట్‌లో ఆదివారం జరిగిన ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు.



ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'అవినీతికి వ్యతిరేకంగా మోదీ పూర్తి శక్తితో పోరాడుతుంటే ఈ వ్యక్తులు ఇండియా కూటమిని ఏర్పాటు చేశారు.. మోదీని భయపెడతామని వారు భావిస్తున్నారు... కానీ భారతదేశం నా కుటుంబం.. దానిని అవినీతిపరుల నుంచి రక్షించడానికి నేను చర్యలు తీసుకుంటున్నాను' అని అన్నారు. ప్రధాని నియంతృత్వ విధానాలు అవలంబిస్తున్నారని ఆరోపిస్తూ ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్, జేఎంఎం నేత హేమంత్ సోరెన్‌ల అరెస్ట్‌ను వ్యతిరేకిస్తూ న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి నేతలు చేపట్టిన ర్యాలీపై ప్రధాని మోదీ ఎదురుదాడికి దిగారు. అవినీతికి వ్యతిరేకంగా తాను చర్యలు తీసుకుంటున్నందున కొంతమంది ప్రజలు విస్తుపోతున్నారని మోదీ దుయ్యబట్టారు. 'నా దేశాన్ని అవినీతిపరుల నుంచి రక్షించడానికి నేను పెద్ద యుద్ధం చేస్తున్నాను.. అందుకే వారు నేడు కటకటాల వెనుక ఉన్నారు.. సుప్రీంకోర్టు నుంచి కూడా బెయిల్ పొందలేరు' అని పరోక్షంగా కేజ్రీవాల్ అరెస్ట్‌పై ప్రధాని మోదీ వ్యాఖ్యలు చేశారు. 'ఈ ఎన్నికలు రెండు శిబిరాల మధ్య పోరు.. ఒకవైపు అవినీతి నిర్మూలనకు ఎన్‌డీఏ కట్టుబడి ఉంది.. మరోవైపు అవినీతి నేతలను రక్షించడంపై దృష్టి సారించిన ఇండియా కూటమి.. అవినీతిని తొలగించాలా వద్దా అనేది మీరే నిర్ణయించుకోవాలి... "అవినీతిపరులు వినాలి.. మోదీపై ఎన్ని దాడులు చేసినా ఇతను మోదీ ఆగడు.. ఎంత పెద్ద అవినీతిపరుడైనా కచ్చితంగా చర్యలు తీసుకుంటాడు.. దోచుకున్న వాడు. దేశానికి తిరిగి ఇవ్వాలి.. ఇది మోదీ హామీ' అని ప్రధాని అన్నారు. ఇదే సమయంలో 1974లో కచ్చతీవు ద్వీపాన్ని శ్రీలంకకు అప్పటి ఇందిరా గాంధీ ప్రభుత్వం అప్పగించిందని, ప్రతిపక్ష కూటమి దేశ ఐక్యత, సార్వభౌమాధికారాన్ని దెబ్బతీయడానికి ప్రయత్నిస్తోందని ఆరోపించారు. 'ఈ రోజు కాంగ్రెస్ మరొక భారత వ్యతిరేక విధానం బట్టబయలైంది. భారత్, శ్రీలంక మధ్య ఉన్న కచ్చతీవు ద్వీపం జాతీయ భద్రత కోణం దృష్ట్యా చాలా ముఖ్యమైంది.. స్వాతంత్ర్యం తర్వాత దీనిని కాంగ్రెస్ అప్పగించింది.. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అకృత్యాలకు భారతదేశం ఇప్పటికీ మూల్యం చెల్లించుకుంటోంది' అని దుయ్యబట్టారు. 2024 లోక్‌సభ ఎన్నికలు కేవలం ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మాత్రమే కాకుండా వికసిత్ భారత్‌ను రూపొందించడానికి ఉద్దేశించినవని, రాబోయే ఐదేళ్ల కోసం తమ ప్రభుత్వం రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తోందని ప్రధాని మోదీ అన్నారు.




# ఎప్పటికీ అలా అడగను



అప్పుడప్పుడూ అనువాద చిత్రాలతోనూ పలకరించేవాడు. కానీ 'సలార్' మూవీలో కీలక పాత్రతో పృథ్వీరాజ్‌కు మన దగ్గర వచ్చిన గుర్తింపే వేరు తెలుగు వారికి ఈ మధ్య బాగా చేరువైన మలయాళ నటుడు పృథ్వీరాజ్. అతను తెలుగులో 'పోలీస్ పోలీస్' అనే డైరెక్ట్ మూవీ చేసిన విషయం జనాలకు పెద్దగా తెలియదు. అప్పుడప్పుడూ అనువాద చిత్రాలతోనూ పలకరించేవాడు. కానీ 'సలార్' మూవీలో కీలక పాత్రతో పృథ్వీరాజ్‌కు మన దగ్గర వచ్చిన గుర్తింపే వేరు. ఇప్పుడతను తన డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన 'ది గోట్ లైఫ్: ఆడుజీవితం'ను ఒకేసారి మలయాళంతో పాటు బహు భాషల్లో రిలీజ్ చేస్తున్నాడు. అందులో తెలుగు వెర్షన్ కూడా ఉంది. దీన్ని ప్రమోట్ చేసే విషయంలో పృథ్వీరాజ్ ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నాడు. హైదరాబాద్‌కు తన టీంతో విచ్చేసి అనేకమంది సినీ ప్రముఖులకు స్పెషల్ షో వేయడమే కాక.. ప్రెస్ మీట్ పెట్టాడు. అలాగే మీడియాకు వన్ టు వన్ ఇంటర్వ్యూలు కూడా ఇచ్చాడు. హీరోయిన్ ను సీక్రెట్ గా పెళ్ళి చేసుకున్న హీరో సిద్ధార్థ్! ఐతే 'సలార్'లో తాను స్క్రీన్ చేసుకున్న ప్రభాస్‌నే పిలిచి ప్రమోషన్లకు ఉపయోగించుకుని ఉంటే సినిమాకు బాగా ఉపయోగపడేదనే అభిప్రాయం చాలామందిలో వ్యక్తమైంది. ఇదే విషయం ఓ ఇంటర్వ్యూలో అడిగితే.. పృథ్వీరాజ్ ఇచ్చిన సమాధానం విని హ్యాట్సాఫ్ అనకుండా ఉండలేరు. "నేను ప్రభాస్‌ను పిలిస్తే అతను నో చెప్పలేడు. కచ్చితంగా ప్రమోషనల్ ఈవెంట్‌కు వస్తాడు. కానీ అతను నో అనలేడు కాబట్టే నేను తనను పిలవలేను. స్నేహం ఉంది కదా అని మొహమాటపెట్టి సినిమాల ప్రమోషన్ల కోసం వాడుకోకూడదు. ఇప్పుడే కాదు.. నేనెప్పుడు ప్రభాస్‌ను నా సినిమా ప్రమోషన్ కోసం పిలవను. నేనొక మంచి సినిమా చేశాను. దాన్ని ప్రమోట్ చేయడానికి మీడియా, ప్రేక్షకులు చాలు. సినిమా నచ్చితే ప్రేక్షకులు చూస్తారు" అని పృథ్వీరాజ్ చక్కటి సమాధానం చెప్పాడు. 'ది గోట్ లైఫ్' ఈ గురువారమే ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

# సుగుణసుందరి అవతారం



అవును.. ఇది సడెన్ ట్విస్ట్.. ఊహించని ట్విస్ట్.. వరుసగా కథానాయికలు వధువులుగా మారుతున్నారు. నచ్చినవాడిని పెళ్లాడేస్తున్నారు. వరుసగా కథానాయికలు వధువులుగా మారుతున్నారు. నచ్చినవాడిని పెళ్లాడేస్తున్నారు. కానీ చాలా కాలంగా తమన్నా పెళ్లి గురించి అడిగితే దాటవేస్తోంది. ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదు. తన ప్రియుడు విజయ్ వర్మతో డేట్ గురించి మాత్రమే మాట్లాడుతోంది కానీ, పెళ్లి గురించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. చూస్తుంటే ఇక తమన్నాకు కూడా లగ్గం పెట్టే సమయం ఆసన్నమైందని నెటిజనుల్లో గుసగుస ఆగడం లేదు. అయితే ఇంతలోనే ఒక సడెన్ ట్విస్ట్. తమన్నా వధువుగా మారింది. బ్రైడల్ దుస్తుల్లో ఫోటోషూట్ లో పాల్గొంది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో దుమారం రేపుతున్నాయి. అయితే తమన్నా నిజంగానే పెళ్లికూతురు అవుతోందా? అంటూ అభిమానులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. తమన్నా పెళ్లికూతురు అయిన మాట నిజమే కానీ, ఇది కేవలం డిజైనర్ షో కోసం మాత్రమే. ఇది కేవలం ఒక అందమైన డిజైనర్ ఫోటోషూట్. ప్రఖ్యాత డిజైనర్ రాహుల్ మిశ్రా రూపొందించిన బ్రైడల్ డిజైనర్ దుస్తుల్లో తమన్నా ముగ్ధ మనోహర రూపం కట్టి పడేస్తోంది. రకరకాల డిజైనర్ దుస్తుల్లో తమన్నా వధువు అవతార్ మతులు చెడగొడుతోంది. ఇందులో ఒక ఫోటోగ్రాఫ్ లో తమన్నా మత్స్యకన్య అవతారంలోను కనిపించింది. ఈ లుక్ నిజంగా స్టన్నింగ్. నేలమీదికి జాలువారుతూ పొడవాటి డిజైనర్ లెహంగాలో తమన్నా విరహాన్ని ప్రదర్శిస్తున్న మరో ఫోటోగ్రాఫ్ కూడా వేడి పెంచుతోంది. వీటికి భిన్నంగా బుట్ట బొమ్మ అవతారంలో భారీతనం నిండిన డిజైనర్ ఫ్లోరల్ టాప్ లోను తమన్నా ఎంతో అందంగా కనిపించింది. ఈ ఫోటోషూట్ లో తమన్నా బెస్ట్ గెటప్స్ యూత్ ని ఆకర్షిస్తున్నాయి. మరోవైపు తమన్నా కెరీర్ పరంగా సెలక్టివ్ గా ముందుకు సాగుతోంది. కెరీర్ మ్యాటర్ కి వస్తే తమన్నా ఓదెలా 2లో నటిస్తోంది. ఇటీవల మహా శివరాత్రి 2024 నాడు తమన్నా నటిస్తున్న చిత్రం ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదలైంది. హర్ హర్ మహాదేవ్! హ్యాపీ మహా శివరాత్రి అంటూ పోస్టర్ కి క్యాప్షన్ ని కూడా ఇచ్చింది తమన్నా. పోస్టర్‌లో తమన్నా సాధువు అవతారంలో కనిపించి ఆశ్చర్యపరిచింది. ఒక చేతిలో పవిత్రమైన శంఖం .. మరో చేతిలో డ్రమ్‌ని పట్టుకుని వింతగా కనిపించింది.

# ఇప్పుడు ప్రొడ్యూసర్‌గా...

రెండే రెండు సినిమాలతో పాన్ ఇండియా లెవెల్‌లో ఫేమస్ అయ్యారు తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా రెండే రెండు సినిమాలతో పాన్ ఇండియా లెవెల్ లో ఫేమస్ అయ్యారు తెలుగు దర్శకుడు సందీప్ రెడ్డి వంగా. అర్జున్ రెడ్డి, యానిమల్ మూవీలతో ఓ రేంజ్ లో గుర్తింపు సంపాదించుకున్నారు. అర్జున్ రెడ్డి సినిమాను బాలీవుడ్ లో కబీర్ సింగ్ పేరుతో రీమేక్ అక్కడ కూడా బ్లాక్ బస్టర్ హిట్ కొట్టారు. ఇటీవల యానిమల్ సినిమాతో సందీప్ రెడ్డి వంగా ఎలాంటి సంచలనం సృష్టించారో అందరికీ తెలిసిందే. బాలీవుడ్ స్టార్ నటుడు రణబీర్ సింగ్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న హీరోహీరోయిన్లుగా నటించిన ఈ సినిమా..



వరల్డ్ వైడ్‌గా రూ.900 కోట్లకుపైగా రాబట్టింది. ఇండియన్ బాక్సాఫీస్ వద్ద అనేక రికార్డులు కొల్లగొట్టింది. మేకర్స్‌కు రూ. కోట్లలో లాభాలు తెచ్చిపెట్టింది. సినిమా విషయంలో అనేక విమర్శలు వచ్చినా.. తగ్గేదేలే అంటూ దూసుకెళ్లింది. ఆ తర్వాత ఓటీటీలోకి కూడా వచ్చి రికార్డులు తిరగరాసింది. ఇక సందీప్ నెక్స్ట్ సినిమాలపై అందరి దృష్టి పడింది. ఆయన లైనప్ మామూలుగా లేదు. స్టార్ హీరోలతో వర్క్ చేయనున్నారు. పాన్ ఇండియా హీరో ప్రభాస్ తో స్పిరిట్ మూవీ తీయనున్నారు. అందుకు సంబంధించిన స్క్రిప్ట్ పై ప్రస్తుతం వర్క్ చేస్తున్నారు. ఈ సినిమాపై ఇప్పటికే మూవీ లవర్స్ లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తో కూడా సినిమా చేయనున్నారు. అయితే సందీప్.. ఇప్పుడు తెలుగు చిత్రాలను నిర్మించే ఆలోచనలో ఉన్నారట. అందుకు గాను హైదరాబాద్ లో ఓ ఆఫీస్ కూడా ఇటీవల స్టార్ట్ చేశారట. స్క్రిప్టులను పరిశీలించడానికి ఓ స్పెషల్ టీమ్ ను కూడా ఏర్పాటు చేశారట. సందీప్ రెడ్డి వంగా ఫైనల్ చేశాకే.. ఆ స్క్రిప్ట్ ఓకే అవుతుందట. టాలీవుడ్ కు అనేక మంది యంగ్ అండ్ టాలెంటెడ్ డైరెక్టర్లను పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ఇలా చేస్తున్నారట. ఇప్పటి వరకు ఇంకా ఒక్క స్క్రిప్ట్ కూడా సందీప్ రెడ్డి వంగా ఓకే చేయలేదట. కానీ 2024 ముగిసేలోపు రెండు తెలుగు సినిమాలు ప్రకటించాలని ఫిక్స్ అయ్యారట. అందుకు తగ్గట్లు ప్లాన్ చేస్తున్నారట. త్వరలోనే సందీప్ స్పిరిట్ మూవీ షూటింగ్ స్టార్ట్ చేయనున్నారట. అయితే అక్టోబర్ లో షూటింగ్ మొదలవుతుందనుకున్నా.. కొద్ది రోజులు లేట్ అవ్వొచ్చని తెలుస్తోంది. మరి సందీప్ నిర్మాతగా తొలి మూవీ ఎప్పుడు ప్రకటిస్తారో చూడాలి.

# జరగండి పాటకు అన్నీ కోట్లు ఖర్చు చేశారా?



కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్.. గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో రామ్ చరణ్.. గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్న విషయం తెలిసిందే. స్టార్ ప్రొడ్యూసర్ దిల్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం చివర దశలో ఉంది. ఎప్పుడో మూడేళ్ల క్రితం పట్టాలెక్కిన ఈ మూవీ.. ఇప్పటికీ షూటింగ్ జరుపుకుంటూనే ఉంది. అప్పుడెప్పుడో టైటిల్ అనౌన్స్మెంట్, ఫస్ట్ లుక్ రిలీజ్ చేసిన మేకర్స్.. తాజాగా చెర్రీ పుట్టిన రోజు నాడు మరో అప్డేట్ ఇచ్చారు. గత ఏడాది దీపావళికి రిలీజ్ చేస్తామని ప్రకటించిన జరగండి సాంగ్‌ను నేడు రిలీజ్ చేశారు గేమ్ ఛ్టెంజర్ మేకర్స్. తమన్ సంగీతం అందించిన ఈ సాంగ్.. గతంలో సోషల్ మీడియాలో లీక్ అయిన విషయం తెలిసిందే. అప్పుడు వేరే సింగర్స్ తో పాడించిన ఈ సాంగ్‌ను ఇప్పుడు.. దలేర్ మెహింది, సునీత చౌహన్ తో తమన్ పాడించారు. ఈ లిరికల్ సాంగ్‌లో హీరోహీరోయిన్లు రామ్ చరణ్, కియారా అద్వానీ స్టైలిష్‌గా స్టెప్పులు వేసి అదరగొట్టారు. అయితే జరగండి జరగండి పాటకు ప్రముఖ డ్యాన్స్ మాస్టర్ ప్రభుదేవా కొరియోగ్రఫీ చేశారు. ఈ సాంగ్ కు మేకర్స్.. ఏకంగా రూ.16 కోట్లు నుంచి రూ.18 కోట్లు ఖర్చు చేశారని సినీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. ఇక పాట బ్యాక్ గ్రౌండ్ లో కనిపిస్తున్న కలర్ ఫుల్ భవనాలు సెట్సే కానీ.. ఒరిజినల్ లొకేషన్స్‌లా అనిపిస్తున్నాయి. సెట్స్ తోపాటు గ్రాఫిక్స్ కోసమే భారీ మొత్తంలో మేకర్స్ ఖర్చు పెట్టినట్లు తెలుస్తోంది. శంకర్ చేస్తున్న ఫస్ట్ తెలుగు మూవీ గేమ్ ఛేంజర్ కావడం గమనార్హం. ఇప్పటికే భారతీయుడు, ఒకే ఒక్కడు వంటి పలు డబ్బింగ్ సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువయ్యారు శంకర్. వినయ విధేయ రామ సినిమా తర్వాత మరోసారి రామ్ చరణ్ చరణ్, కియారా జంటగా ఈ మూవీలో యాక్ట్ చేస్తున్నారు. దాదాపు రూ. 200 కోట్ల బడ్జెట్ తో ఈ సినిమాను దిల్ రాజు నిర్మిస్తున్నట్లు సమాచారం. శంకర్ తెరకెక్కిస్తున్న ఈ పొలిటికల్ యాక్షన్ థ్రిల్లర్ లో రామ్ చరణ్.. డ్యూయల్ రోల్ లో నటిస్తున్నారు. ఐపీఎస్ ఆఫీసర్ గా చరణ్ కనిపించబోతున్నట్లు సమాచారం. సెప్టెంబర్ లో ఈ మూవీ రిలీజ్ చేస్తామని ఇప్పటికే దిల్ రాజు... ప్రకటించారు. కానీ అఫీషియల్ అప్డేట్ మాత్రం ఇప్పటి వరకు రాలేదు. ఈ మూవీ ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ వీడియో దక్కించు కున్న విషయం

# ఆగలేకపోతున్నా అంటున్న జాన్వీ



కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా పై జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. అతిలోక సుందరి శ్రీదేవి నట వారసురాలు జాన్వీ కపూర్ హీరోయిన్‌గా వరుస సినిమాలను టాలీవుడ్ లో చేసేందుకు రెడీ అవుతుంది. ఇప్పటికే ఎన్టీఆర్ తో దేవర సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. కొరటాల శివ దర్శకత్వంలో రూపొందుతున్న దేవర సినిమా పై జాన్వీ కపూర్ చాలా ఆశలు పెట్టుకుని ఎదురు చూస్తుంది. మరో వైపు రామ్ చరణ్ కు జోడీగా బుచ్చిబాబు దర్శకత్వంలో జాన్వీ కపూర్ సినిమా చేస్తుంది. ఇటీవలే ఆ సినిమా పూజా కార్యక్రమాలు జరిగాయి. అందులో జాన్వీ పాల్గొనడం జరిగింది. తెలుగు లో రెండు సినిమాల్లో నటించడంతో పాటు మరో స్టార్ హీరో సినిమాలో ఐటెం సాంగ్ చేయబోతుందనే వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే దేవర సినిమా షూటింగ్ లో పాల్గొన్న జాన్వీ కపూర్ మళ్లీ ఎప్పుడెప్పుడు ఎన్టీఆర్ తో కలిసి సెట్స్‌లో అడుగు పెడతామా అంటూ ఎదురు చూస్తున్నట్లు పేర్కొంది. దేవరలో మళ్లీ తంగ పాత్ర చిత్రీకరణ కోసం ఇక ఏమాత్రం వేచి ఉండలేక పోతున్నాను అంటూ తన ఇన్ స్టాలో పేర్కొంది. ఎన్టీఆర్ తో కలిసి జాన్వీ కపూర్ చేస్తున్న దేవర సినిమా అక్టోబర్ లో విడుదల అవ్వబోతుంది. దేవర రెండు పార్ట్ లుగా రాబోతున్న విషయం తెల్సిందే. మొదటి పార్ట్ అక్టోబర్ లో విడుదల అవ్వనుండగా, రెండో పార్ట్ 2025 చివర్లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇక రామ్ చరణ్ తో జాన్వీ కపూర్ సినిమా రెగ్యులర్ షూటింగ్ ఈ సమ్మర్ లోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయి. శ్వసనీయంగా అందుతున్న సమాచారం ప్రకారం రెండు సినిమాల్లో కూడా జాన్వీను అందమైన పల్లెటూరు అమ్మాయిగా చూడబోతున్నాం. హిందీలో ఇప్పటి వరకు దక్కని కమర్షియల్ హిట్ తెలుగు సినిమాలతో దక్కించుకుంటాను అనే నమ్మకంతో జాన్వీ కపూర్ కనిపిస్తుంది. తెలుగులో నటిస్తూనే మరో వైపు బాలీవుడ్ సినిమాల్లో కూడా ఈ అమ్మడు నటిస్తూ ఉంది.



# చరణ్‌కి గ్రాండ్ విషెస్!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు కావడంతో అభిమానుల విషెస్‌తో సోషల్ మీడియా షేక్ అవుతోంది మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పుట్టిన రోజు కావడంతో అభిమానుల విషెస్ తో సోషల్ మీడియా షేక్ అవుతోంది. తమదైన శైలిలో అభిమానం చాటుతూ విషెస్ తెలియజేస్తున్న పోస్టులు నెట్టింట వైరల్ అవుతు న్నాయి. ఇక సెలబ్రిటీలు... సన్నిహితులు.. స్నేహితులు అంతా చరణ్‌కి శుభాకాంక్షలు తెలియ జేస్తున్నారు. ఇక ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అయితే బావ చరణ్‌కి ఎంతో ప్రత్యేకంగా విషెస్ తెలియజేసారు. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీలో చరణ్‌తో ఉన్న ఫోటోని షేర్ చేసి హ్యాపీ బర్త్ డే అంటూ విష్ చేసారు. ఇక్కడ చరణ్ వైట్ కలర్ షర్ట్ ప్యాంట్‌లో ఉండగా..బన్నీ మాత్రం బ్లాక్ దుస్తుల్లో నవ్వుతూ కనిపిస్తున్నారు. ఇది పబ్‌లో దిగిన ఫోటో లా ఉంది. బర్త్ డ్ పార్టీ ఎంజాయ్ చేస్తోన్న సమయంలో క్యాప్చర్ చేసిన పిక్ ఇది. మరి ఈపార్టీలో ఇంకా ఎవరెవరు? ఉన్నారు? అన్నది తెలియాలి. ప్రస్తుతం ఈ పిక్ నెట్టింట వైరల్‌గా మారింది. చరణ్..బన్నీ అభిమానుల్ని విపరీతంగా ఆకట్టుకుంటుంది. బావ-బామ్మర్ది ఇద్దరు ఒకే ఫ్రేమ్‌లో అంటూ ఫన్నీ కామెంట్లు పోస్ట్ చేస్తున్నారు. నేడు ఇద్దరు పాన్ ఇండియా స్టార్లే! కదా మరి ఆ ఇద్దరు కలిసి సినిమా చేసేది? ఎప్పుడంటూ ఓ నెటి జనుడు పోస్ట్ చేసాడు. వాళ్లిద్దరు కలిసి నటించాలని అల్లు అరవింద్ కూడా అంతే కోరుకుంటున్నారు. ఇద్దరి కోసం ఇప్పటికే చరణ్-అర్జున్ అంటూ ఓ టైటిల్ కూడా రిజిస్టర్ చేయించిన సంగతి తెలిసిందే. ఆ కాంబినేషన్‌ని అరవింద్ గారే నిర్మిస్తే అంతకు మించిన సంతోషం ఏముంటుంది. విషెస్ సంగతి చూస్తే టాలీవుడ్ నుంచి పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ సహా పలువురు సెలబ్రిటీలు విషెస్ తెలియజేసారు. రామ్ చరణ్ మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని.. ఎంత ఎదిగిన ఒదిగి ఉంటాడని.. పెద్ద వారి పట్ల.. సాంప్రదాయ పద్ధతులు పట్ల చాలా గౌరవంగా వ్యవహరిస్తాడని.. ప్రతి విషయంలోనూ విద్యార్థిలా నడుచు కుంటాడన్నారు. ఇవే తనకి శ్రీరామ రక్ష అని పవన్ అభిప్రాయపడ్డారు. చరణ్ శ్రీవారిదర్శనంలో ఉన్నసంగతి తెలిసిందే.

# పిలిస్తే ప్రచారం చేస్తా..



పవన్ కళ్యాణ్ పిలిస్తే జనసేన పార్టీకి ప్రచారం చేస్తానని అన్నారు యాంకర్ అనసూయ భరద్వాజ్. మెగా అభిమానుల్ని, జన సైనికుల్ని ప్రసన్నం చేసుకునే వార్త చెప్పింది అనసూయ భరద్వాజ్. సొసైటీపై సినిమా ప్రభావం ఎక్కువగా ఉంటుందని.. కాబట్టి సొసైటీలో ఉంటున్న తనకీ ఓ మంచి నాయకుడ్ని ఎన్నుకునే బాధ్యత ఉందని.. కాబట్టి తాను చెప్తే వినేవాళ్లు ఉండటం తన అదృష్టం అని అన్నారు అనసూయ. తాజా ఇంటర్వ్యూలో అనసూయ మాట్లాడు తూ.. 'ఇది వివాదం అవ్వొచ్చు కానీ.. అడిగారు కాబట్టి చెప్తున్నా. నేను తప్పై ఉండొచ్చు. నాకు లీడర్స్‌తోనే పని. పొలిటికల్ పార్టీలతో కాదు. పవన్ కళ్యాణ్ గొప్ప నాయకుడు. ఆయన ప్రచారం చేయమని పిలిస్తే తప్పకుండా వెళ్తాను. జబర్దస్త్‌లో రోజా, నాగబాబు ఇద్దరితో కలిసి పనిచేశాను. నాకు నాగబాబు గారు బాగా క్లోజ్. ఒకవేళ అటు నుంచి రోజా గారూ.. ఇటు నుంచి నాగబాబు గారూ పార్టీలోకి పిలిస్తే.. వాళ్లు ఇద్దరూ పిలుపునిస్తే.. ఆ రెండు పార్టీల్లోకి వెళ్తాను. కానీ అది నా జాబ్ కాదు. నేను ఏది నమ్ముతానంటే.. నా అజెండాని బట్టి నేను సపోర్ట్ చేస్తాను. నాకు రాజకీయాలంటే ఇష్టం లేదు. మా నాన్న గారు రాజకీయాల్లో ఉండేవారు. ఆయన పాలిటిక్స్ మానేయడానికి కారణం నేనే. మంచి లీడర్‌ని ఎన్నుకోమని నేనే వేరే వాళ్లకి చెప్పడం వాళ్లు నా వినడం అది నా అదృష్టం. నేను చెప్తే వింటారు కాబట్టి.. కరెక్ట్‌గా చెప్పాలి. నేను చెప్తే వింటారని ఏది పడితే అది చెప్పడం తప్పు. సినిమా అనేది చాలా ఇంపాక్ట్ చేస్తుంది. ఒకవేళ జనసేన నుంచి ప్రచారం చేయమని అడిగితే తప్పకుండా వెళ్తాను. పవన్ కళ్యాణ్ మంచి లీడర్ కాబట్టి.. ఆయన పిలిస్తే నేను వెళ్తాను. నేను వెళ్తే మాత్రం తెలుసుకునే వెళ్తాను' అంటూ తన పొలిటికల్ ఎంట్రీ గురించి చెప్పుకొచ్చారు యాంకర్ అనసూయ.

# కల్కి గురించి కమల్ హాసన్..



ప్రభాస్ ప్రధాన పాత్రలో నటిస్తున్న కల్కి 2898 ఏడీ సినిమా మే 9న రిలీజ్ కాబోతుంది. అయితే తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో కమల్ హాసన్ ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు. ప్రభాస్ నటిస్తున్న 'కల్కి 2898 సినిమాను అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్నారు. మహానటి డైరెక్టర్ నాగ్ అశ్విన్ ఈ సినిమాకి దర్శకత్వం వహిస్తున్నారు. ఇటీవల కల్కి టీమ్ ఇటలీలో ఓ షూటింగ్ షెడ్యూల్ ముగించింది. ప్రభాస్-దిశా పటానిపై ఓ రొమాంటిక్ సాంగ్‌ను చిత్రీకరించారు. ఇక ఈ చిత్రంలో కమల్ హాసన్ కూడా నటిస్తున్న సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమాపై ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు కమల్ హాసన్.నా రోల్ ఇదే... ఈ భారీ బడ్జెట్ సినిమాలో తాను అతిథి పాత్రలో మాత్రమే నటిస్తున్నట్లు ఓ ఇంటర్వ్యూలో కమల్ క్లారిటీ ఇచ్చారు. అయితే చాలా మంది కమల్ ఈ సినిమాలో విలన్ పాత్రలో నటిస్తున్నారని ఊహించారు. కానీ వారందరికీ షాకిస్తూ కమల్ తాను గెస్ట్ రోల్ మాత్రమే చేస్తున్నానని చెప్పారు. అయితే ఇది విక్రమ్ సినిమాలో చివరిలో వచ్చే రోలెక్స్ పాత్రలా ఉంటుందేమో అంటూ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు. ఎందుకంటే విక్రమ్‌లో సూర్య చేసిన ఈ రోలెక్స్ పాత్ర కేవలం 5 నిమిషాలే ఉన్నా ఫ్యాన్స్‌కి మాత్రం తెగ నచ్చేసింది. తర్వాత పార్ట్‌పై భారీ అంచనాలు పెంచేలా చేసింది రోలెక్స్ క్యారెక్టర్. ఇక కమల్ పాత్ర కూడా అలానే ఉంటుందేమో అని ఆయన ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ఇక ఈ చిత్రంలో అమితాబ్ బచ్చన్ మరో కీలక పాత్రలో నటిస్తున్నారు. దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తుంది. ఇక దిశా పటానీ కూడా మరో కీలక రోల్‌లో కనిపిస్తుంది. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల కారణంగా కల్కి సినిమా వాయిదా పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కానీ మూవీ టీమ్ మాత్రం ఇప్పటివరకూ సినిమా రిలీజ్ వాయిదాపై ఎలాంటి అప్‌డేట్ ఇవ్వలేదు. మరి చిత్రాన్ని వాయిదా వేస్తారో లేక అనుకున్నట్లుగా మే 9న రిలీజ్ చేస్తారో చూడాలి. ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌ని అశ్విని దత్ నిర్మిస్తున్నారు. సంతోష్ నారాయణన్ మ్యూజిక్ అందిస్తున్నారు. ఇక కల్కితో పాటు ప్రభాస్ చేతిలో మరో రెండు సినిమాలు ఉన్నాయి.